www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
సోమవారం | 27 | అక్టోబర్ | 2025 | పేజీలు: 08



కాసులకు కక్కుర్తి పడి
అడ్డంకులు లేవు !!
మూన్నాళ్ల ముచ్చటగా కూల్చివేతలు
అధికారుల తీరుపై ప్రజల విస్మయం
కూల్చిన చోట మళ్లీ భవనాలు
ఇంద్రేశం పురపాలక పరిధిలో చిన్న చిన్న సందుల్లో భారీ భవంతులు
ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు
కానరాని సెట్‌బ్యాక్స్
ప్లాన్ కంటే అదనంగా రెండేసి అంతస్థులు
కళ్లు మూసుకుంటున్న టౌన్‌ప్లానింగ్ అధికారులు
నేల స్వభావం పరిశీలించకుండానే అనుమతులు జారీ

# అ"ధనం" అంతస్తుల జోరు !









**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి :** పొందిన అనుమతుల కన్నా దర్జాగా అదనపు భవంతుల నిర్మాణం. కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే పరిస్థితి. అడ్డుకునే అధికారులే కాసులకు కక్కుర్తి పడి అక్రమ నిర్మాణాలకు కళ్ళెం వేయట్లేదు. అనుమతు లకు విరుద్ధంగా భారీ నిర్మాణాలు ఇంద్రేశం మున్సిపల్ పరిధిలో అడ్డు అదుపు లేకుండా నిర్మిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవలసిన అధికారులు అమ్యామ్యాలకు మరిగి ఏదో ఒక సాకు చెబుతూ అక్రమ నిర్మాణ దారులకు వత్తాసు పలుకుతున్నారు. ఇంద్రేశం పురపాలక ఆదాయానికి భారీ స్థాయిలో గండి పడుతోంది. అధికారుల చేతివాటంతోనే అక్రమ ..మిగతా 2లో

భూభారతితో


## సమస్యలకు చెక్

**క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, అక్షిత బ్యూరో :** భూ భారతితో సమస్యలకు చెక్ పెట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్‌లో వర్ధన్నపేట, దుగ్గొండి మండలాలకు సంబంధించిన భూభారతి, పీఓటీ రికార్డులను పరిశీలించారు. సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను నిబంధనల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు ..మిగతా 2లో



## పయనం... నరక ప్రాయం

గుంతల మయంగా గణేష్ నగర్ రోడ్

గందరగోళం గంగస్థాన్ ఫేస్ 1

**నిజామాబాద్, అక్షిత ప్రతినిధి :** ఇక్కడ పయనం.. నరక ప్రాయాన్ని తలపిస్తుంది. నిజామాబాద్ నగరంలో గల గణేష్ నగర్ రహదారి, ప్రస్తుతం ఇప్పుడు ఉన్న రోడ్డు ప్రజలకు ప్రయాణం చేసే రహదారిగా కాకుండ, ప్రమాదాల పంట పొలం"గా, నరకానికి ప్రతిరూపంగా మారిపోయిందని స్థానికులు వాపోతున్నారు. గంగస్థాన్ మెడికల్ గోదాం పక్కనుండి వెళ్లే ఈ రోడ్, పగుళ్లతో, గుంతలతో నిండిపోయి ప్రజల ..మిగతా 2లో

కాంగ్రెస్‌తోనే

## బీసీలకు పెద్దపీట

**కాపు సంఘం సభ్యుల ఆత్మీయ కలయిక**

**మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్, వి హనుమంత రావు**



**శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి :** కాంగ్రెస్ తోనే బీసీలకు పెద్దపీట. విద్యార్థి నేత స్థాయి నుంచి మంత్రి నయ్యాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కొండాపూర్ లోని మినర్వా హెూటల్లో ఆదివారం కాపు సంఘం సభ్యులతో ఆత్మీయ సమావేశం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాఘవరావు ..మిగతా 2లో

## కాంగ్రెస్ తోనే బీసీలకు పెద్దపీట



**మొదటి పేజీ తరువాయి...**

అధ్యక్షతన జరిగింది. మంత్రులు పొన్నం ప్రభాకర్, గడ్డం వివేక్ వెంకటస్వామి, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కష్టపడే వ్యక్తి, ప్రజలకు సేవ చేసే నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందని, కాపు సోదరులకు తమ సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తారన్నారు. విద్యార్థి నాయకుల నుండి మేము ఈ స్థాయికి ఎదిగామని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. కష్టపడి పని చేస్తే గుర్తింపు ఉంటుందని అన్నారు. కాపు సంఘం నాయకులు మిరియాల రాఘవరావు మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రాబోయే కార్పొరేటర్ ఎన్నికల్లో ప్రత్యేకంగా స్థానాలు కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నం చేస్తామని, కార్పొరేటర్ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తామని మంత్రి అన్నారు. మంత్రి వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవును గెలిపించాలని కోరారు. కాపు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాఘవరావు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా నవీన్ యాదవ్ ను గెలిపించుకుంటామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఏడు డివిజన్ లలో కాపులు ఉన్నారని, అందర్నీ కలుపుకుంటూ పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మిరియాల ప్రీతం, పార్టీ సీనియర్ నాయకులు గాలి అనిల్, శ్రీరామ్, రమేష్ నాయుడు, శ్యామ్, కొండాపూర్ కాపు సంఘం అధ్యక్షులు కత్తుల శివకుమార్ కాపు సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## భూభారతితో సమస్యలకు చెక్



**మొదటి పేజీ తరువాయి...**

తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీలకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసంబంధిత రికార్డుల ప్రామాణికత, డేటా అప్‌డేట్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పారదర్శకత, వేగం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత అధికారులను సమన్వయంతో పని చేయాలని, పెండింగ్ ఫైళ్లను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో తహసీల్దార్ రాజేశ్వర్, విజయ్ సాగర్, కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అ"ధనం" అంతస్తుల జోరు !



**మొదటి పేజీ తరువాయి...**

నిర్మాణాలు జోరుగా వేలుస్తున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నగర శివారును ఆనుకొని ఉండడంతో గృహ నిర్మాణదారులు ఇంద్రేశం పూరపాలక సంఘం పరిధిలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. నగరానికి ఐటీ రంగానికి అనువుగా ఉండటంతో ప్రజలు ఇక్కడ ఇళ్లు కొనుక్కునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇదే అదునుగా చూసుకొని భవన నిర్మాణదారులు అడ్డగోలుగా నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరైతే జి ప్లస్ టు అనుమతులు తీసుకొని ఐదు అంతస్థుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. ఇంద్రేశం పరిధిలో ఇలాంటి నిర్మాణాలు అనేకం చోటు చేసుకుంటుండగా వాటిని అడ్డుకోవాల్సిన అధికారులు అమ్యమ్యాలకు మరిగారు. అధికారుల తీరుపై ఉన్నతాధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జోరుగా వెలుస్తున్న అధికారులు అవేమి తమకు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని, ఫిర్యాదులు చేస్తే నోటీసులు పంపుతామని నిర్లక్ష్యంగా చెబుతున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణదారుల నుంచి లంచాలు తీసుకుంటూ అధికారులు వారికి కొమ్ముకాస్తున్నారని విమర్శిస్తున్నారు. అధికారులు స్లాబ్ స్లాబుకు రేటు కట్టి మరి నిర్మాణదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణదారులు జి ప్లస్ టు అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరైతే అధికారులకు ముడుపులు ముట్టజెప్పి నూరు నూటా యాబై గజాల స్థలంలోనే సెల్లార్ లు తీసి సెట్ బ్యాక్ లు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారు.

**సెట్ బ్యాక్ లు లేవు.. పార్కింగ్ అసలే లేదు...**

ఇంద్రేశం మున్సిపాలిటీలో, పారిశ్రామిక ప్రాంతం సమీపంలో భవనాలు నిర్మిస్తే కంపెనీల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు అనువుగా ఉంటుందన్న భావనతో వీటిని భారీ స్థాయిలో కట్టేస్తున్నారు. ఈ భారీ బహుళ అంతస్తుల భవనాలకు ఎక్కడ సెట్ బ్యాక్ లు లేవు. వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ కూడా లేదు. ఇళ్ల మధ్య 30 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది. 30 అడుగుల రోడ్డుకు రెండు వైపులా సెట్ బాక్సులు లేకుండా,ఖాళీలు ఉంచకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించారు. భవన నిర్మాణం అక్రమమని తెలిసిన విద్యుత్, జలమండలి అధికారులు కనెక్షన్లు ఇచ్చారు.

**ఉల్లంఘనలను ప్రశ్నించేవారు లేరు**

నిబంధనల ప్రకారం మున్సిపాలిటీలలో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించకూడదు. కానీ,ఖాళీ స్థలాలు, పాత ఇళ్లను స్థిరాస్తి వ్యాపారులు కొనుగోలు చేసి వాటిల్లో యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. సెల్లార్లు, పునాదులు తవ్వేటప్పుడు మున్సిపల్ అధికారులు వెళ్లి అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారంటూ ప్రశ్నించడం లేదు. పైగా ఒకటి, రెండు అంతస్తుల వరకు వచ్చాక... ఇంటి నంబర్లు ఇచ్చి రెండింతల పన్నుతో అక్రమాలను మాఫీ చేస్తున్నారు. ఈ తంతులో మామూళ్ల వ్యవహారం నడుస్తోంది. ఇంటి నంబరు రాగానే విద్యుత్,నల్ల కనెక్షన్లను తెచ్చుకుంటున్నారు.

**ఇవీ నిబంధనలు...**

భవన నిర్మాణాలు చేపట్టే ప్రజలు



అనుమతుల కోసం దరఖాస్తు చేసే సమయంలో సమర్పించిన ప్లాన్‌ను విధిగా అమలు పర్చాలి. అనుమతి కాపీలో పేర్కొన్న విధంగా నిర్మాణం చేపట్టాలి. సెట్ బ్యాక్, రోడ్డు నిబంధనలు పాటించడంతో పాటు అనుమతులు ఉన్న మేరకుపై అంతస్థుల నిర్మాణం చేపట్టాలి. గృహావసరాల కోసం అనుమతులు పొంది, కమర్షియల్‌గా ఉపయోగించే వారిని సైతం నిబంధనల ఉల్లంఘన జాబితాలో చేర్చుతారు. గృహ, కమర్షియల్ భవన నిర్మాణాలతో పాటు'లే అవుట్' అనుమతులు లేకుండా ఏర్పాటు చేసే ప్లాట్లు చట్ట విరుద్ధం కాగా,అలాంటి వాటిపై టాస్క్‌ఫోర్స్ బృందాలకు చర్య లు తీసుకొనే అధికారం ఉంది.

**చతికిలబడ్డ చట్టం...**

మున్సిపాలిటీల పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను అరికట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం మున్సిపల్ చట్టం 2019లోని టీఎస్-బీ పాస్‌కు కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా లేఅవుట్ పర్మిషన్, భవన నిర్మాణాలకు అనుమతులు, తదితర ప్రక్రియను పటిష్టం చేసేందుకు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందాలను సైతం నియమించింది. నిబంధనలను అతిక్రమించే వారిపట్ల కఠినంగా వ్యవహరించేలా టాస్క్‌ఫోర్స్ బృందాలకు విస్తృత అధికారాలను ప్రభుత్వం కట్టబెట్టింది. అందులో భాగంగా అనుమతులు లేని నివాసగృహాలు, కమర్షియల్ భవనాలతోపాటు లేఅవుట్ లేని వెంచర్లలోని నిర్మాణాలను ఎలాంటి ముందస్తు నోటీ సులు జారీ చేయకుండానే నేరుగా కూల్చే

# పయనం... నరక ప్రాయం

**మొదటి పేజీ తరువాయి...**

ప్రాణాలను, ప్రమాదంలోకి నెట్టే విధంగా తయారయిందని, ఎప్పుడు ఎవరు ఏ ప్రాముదానికి గురవుతారోనని భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ నుండి ఏ ప్రాంతం నెట్టేస్తోంది అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నడిరోడ్డులో పగిలిన పైపులు, కుంగిన మట్టి, పూడికలతో నిండిన గుంతలు,ఇవన్నీ కలిపి రహదారి కంటే మురికి బురద పాముల కనిపిస్తోంది. ప్రతి రోజు వందలాది మంది ఈ మార్గంలో ప్రయాణం చేస్తుంటే, ద్విచక్ర వాహనదారులు మట్టిలో జారిపడి పడిపోవడం, చిన్నపిల్లలు, వృద్ధులు గుంతల్లో ఇరుక్కుపోవడం పరిపాటిగా మారింది.

డ్రైనేజీ పనుల పేరుతో తవ్విన రోడ్లను, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా అలాగే వదిలేశాడు. చిత్తశు ద్ధి లేని అధికారుల నిర్లక్ష్యం కారణంగా, పనులు నిలిచిపోవడమే కాకుండా, ఈ రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని పేర్కొంటున్నారు. ఎక్కడా ప్రమాద సూచిక బోర్డులు లేవు, ఎక్కడా భద్రతా



ఏర్పాట్లు లేవు. వర్షం పడితే రహదారి అంతా జలమయం, అయి గుంతలు కనిపించకుండా పోతాయి, దీంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ఇంజినీర్లకు, కాంట్రాక్టర్ కు ఫిర్యాదులు చేసినా,ఎవ్వరూ పట్టించుకోవడంలేదని, కనీసం ప్రజల పట్ల, ప్రమాదాలపట్ల అధికారులకు చిత్తశుద్ధి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తే చాలు అని కాదు, నాణ్యతా ప్రమాణాలు పాటించాలి అని స్థానికులు అంటున్నారు. పగుళ్లు పడేంత తక్కువ నాణ్యత గల రోడ్లు ఎందుకు వేస్తారు?" అంటూ ప్రజలు మండిపడుతున్నారు.

గణేష్ నగర్ రహదారిలోఈ పరిస్థితి కేవలం స్థానిక సమస్య కాదు,ఇది నగర పాలన, పాలకుల, అధికారుల వైఫల్యానికి ప్రతీకగా మారి నిదర్శనంగా నిలిచింది అంటున్నారు. ప్రతి సంవత్సరం దేశవ్యాప్తంగా రోడ్ల గుంతల వల్ల సుమారు 4,000 మంది వరకు మృత్యువాత పడుతున్నారని, నివేదికలు చెబుతున్నాయి, ఇది కేవలం గణాంకం కాదు ప్రాణాల కథ. రికార్డులు కూడా చెబుతున్నాయి అంటున్నారు.

నిజామాబాద్ ప్రజలు ఇప్పుడు ఒకే మాట చెబుతున్నారు.

సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ తక్షణమే నాణ్యతా ప్రమాణాలతో కూడిన రోడ్డును పునర్నిర్మించాలని, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే వచ్చే ఎలక్షన్ లో ఓటుతో బుద్ధి చెపుతాము అని స్థానికులు కారాకండిగా తేల్చి చెబుతున్నారు.

www.aakshitha.com People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# సత్తుపల్లి రాణి సెలెబ్రేషన్స్‌లో మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన

### సహకరించిన కంపెనీలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మట్టా







**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలో స్థానిక రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత మట్టా దయానంద్ విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కు చదువుకున్న యువత నుంచి అపూర్వ స్పందన లభించింది. 14,300 మంది నిరుద్యోగ యువత సత్తుపల్లి లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో పాల్గొన్నారు. 4,611 మందికి సుమారు 72 కంపెనీల ద్వారా ఆదివారం రోజు అపాయింట్మెంట్ లెటర్స్ అందించటం జరిగింది. ఆన్ లైన్ ద్వారా మెగా జాబ్ మేళా కు రిజెస్ట్రేషన్ చేసుకున్న వారు 11,500 మంది మరియు ఆఫ్ లైన్ ద్వారా రీజస్టర్ చేసుకున్న వారు 2,818 మంది హాజరయ్యారు. సుమారు 72 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన యువత కు అక్కడిక్కడే అపాయింట్మెంట్ లెటర్స్ కంపెనీ వారితో కలిసి అందించటం జరిగింది. సత్తుపల్లి సింగరేణి వారి సహకారం మరియు టాస్క్ సంస్థ సహకారం తో జాబ్ మేళా నిర్వహణ కార్యక్రమం జరిగింది. జాబ్ మేళాలో పాల్గొన్న కంపెనీ హెచ్ ఆర్ లు అందరికి మరియు సింగరేణి ఉద్యోగ సిబ్బంది కీ అందరిని సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘు రాం రెడ్డి, సింగరేణి జిఎం షాలెం రాజు ,

సింగరేణి పిఓ ప్రహ్లాద్ , పిఓ నరసింహ రావు మరియు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంస్థ మరియు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు, ఎఎంసి చైర్మన్ లు, ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు, విద్యార్థిని, విద్యార్థుల తల్లి తండ్రులు, ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, లయన్స్ క్లబ్ మరియు సత్తుపల్లి ప్రముఖులు హాజరయ్యారు.



## సదర్ ఉత్సవాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పాల్గొన్న ప్రముఖులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జలకన్య హొటల్ వద్ద శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదర్ సమ్మేళన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ , శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, పి ఎ సి చైర్మన్ అరేకపూడి గాంధీ , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ , 124 అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ సదర్ అంటే యాదవ సోదరుల సదర్ అని, ఇకపై ప్రభుత్వ అధికారిక వేడుకలా జరిపే సదర్ ఉత్సవాలను హైదరాబాద్ నుంచి గ్రామగ్రామాలకూ తీసుకెళ్లాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సంఘం సభ్యులు, మహిళా నాయకురాళ్లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### పాగర్తి సుధాకర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో కొత్తకోత్తూరు గ్రామ పరిధిలో ఉన్న రైతు మాలోతు హనుమా పొలం లో వరి పంట అకాల వర్షానికి దెబ్బ తినడం వల్ల వారి పంట పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండల పరిధి లో ఉన్న పంటలకు అకాల వర్షాలకు నష్టపోయిన వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలకని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేయ్యాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఫసల్ భీమా అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక రక్షణ కల్పిం చేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఒక పథకం. ఈ పథకం కింద ఆహార పంటలు నూనెగింజలు వాణిజ్య మరియు ఉద్యానవన పంటలకు బీమా సౌకర్యం ఉంటుంది. రైతులకు అతి తక్కువ ప్రీమియం రేట్లతో ఈ బీమా అందుబాటులో ఉంటుంది, మిగిలిన ప్రీమియంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయని అన్నారు. ఈ పథకం లక్ష్యాలు ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించడం. రైతు ఆదాయాలను స్థిరీకరించడం. రైతులు మెరుగైన వ్యవసాయ పద్ధతుల్లో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్స హించడమని అన్నారు. ఈ బీమా కవరేజ్ విత్తనం వేసే సమయం నుండి పంటకోత తర్వాత దశ వరకు ఎదురయ్యే సహజ నష్టాలను వరదలు కరువు తుఫానులు అగ్ని ప్రమాదాలు మొదలైనవి కవర్ చేస్తుంది అన్నారు.

ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు నాయకులు సయ్యద్ మోహినుద్దీన్ పిట్టల సూరిబాబు గెల్లా నాగసాయి కందరబోయిన గోపి రైతులు కొండా హర్ష వర్ధన్ తేజావత్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతాను గెలిపించండి.

### మణికొండ బిఆర్ఎస్ నేతలు.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిఆర్ఎస్ గెలుపు తథ్యమని మణికొండ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల, మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూప రెడ్డి లు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు ప్రచారంలో భాగంగా బి ఆర్ఎస్ కాంగ్రెసుల మధ్య ప్రచారం పోటా పోటీగా సాగుతున్నదని స్థానిక ప్రజలు నివ్వెర పోతూ, ఈ ఎన్నికలు లేడీకి కేడీకి మధ్యన జరుగుతున్నయని తర్జన బర్జన పడుతూ చివరకు లేడీ వైపు మొగ్గు చూపుతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు. అట్టి ప్రతిష్టాత్మక ఎన్నికలలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం షేక్‌పేట్ డివిజన్‌లో పార్టీకి చెందిన మణికొండ కార్యకర్తలు ఆదివారం రోజున ఇంటింటి భారీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

అందులో భాగంగా బూత్ 24 లో నాయకులు జిషాన్, అజయ్, రూపా, బిందు, అశోక్, రవి, సాగర్, శ్రీకాంత్, రమేష్ పాల్గొనగా, 25 లో స్థానిక నాయకులు రవి, దాస్, ఆసిఫ్, ఇబ్రహీం, గుట్టమేది నరేందర్, షేక్ ఆరీఫ్, కిరణ్, బాబురావు, 26 లో స్థానికులు అంకమ్మ, జ్యోతి, పుష్ప, రాధిక, స్వప్న, వాసవి, వసంత్, నాయకులు ప్రభు, దేవి ప్రియా, 29 లో స్థానికులు వెంకటేశ్, రాములు, కృష్ణా, యాదగిరి, ప్రభాకర్ లతో పాటు సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, అందె లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, గడ్డమీది శ్రీనివాస్, వెంకటేశ్, తిరుపతి, శకీలా రెడ్డి, 30 లో వెంకటయ్య, మల్లేష్, యాది రావు, రత్నం, మొగిలి, ఎస్. మూర్తి, ఎస్. యాదగిరి, నవీన్ ఆలస్యం, శ్రీకాంత్ ఏరుపుల, బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారనీ ప్రచార బాధ్యతలను నిర్వహిస్తున్న పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, మహిళా విభాగం అధ్యక్షురాలు రూప రెడ్డిలు తెలిపారు.

# బుక్కా సత్యనారాయణకు తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం ప్రధానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయము లో జాతీయ కవి సమ్మేళనం తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు తెలుగు భాష కల్చరల్ అసోసియేషన్ అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో రచయిత్రి అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ధనసి ఉషారాణి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం వి రత్నం అంతర్జాతీయ తెలుగు కళరత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారాలు అందజేశారు. ఈ పురస్కారం ఖమ్మం ప్రముఖ కవి రచయిత నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు డాక్టర్ బుక్కా సత్యనారాయణ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వికాస వేదిక సాహితీ సంస్థ లెనిన్ శ్రీనివాస్ ప్రముఖ రచయిత్రి ఉరిమల సునంద చేబ్రోలు రామకోటేశ్వరరావు వారి చేతుల మీదుగా వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కవి బుక్కా సత్యనారాయణ కరోనా సమయంలో మృతిచెందిన వారిని ఖననం చేయుట చికిత్స పొందుతున్న వారికి అండగా ఉండి వైద్య సదుపాయాలు ఇప్పించడం కరోనా పరిస్థితిలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలలో విరివిగా పాల్గొని మరియు అనాథలకు అన్నదానం వివిధ సేవా రంగాలలో సేవలందించడం మానవత్వం గల వ్యక్తిగా సమాజానికి తన సేవలు అందించి ఇప్పుడు నంది అవార్డు డాక్టరేట్ తెలుగు మాతృశ్రీ సేవ జాతీయ పురస్కారం అవార్డు ఇలా ఎన్నో పెద్దల సమక్షంలో సాహితీ పురస్కారాలు, అందుకోవటం నిజంగా గర్వించదగ్గ విషయమని ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# భక్తులతో కిటకిటలాడిన యాదగిరిగుట్ట



**యాదగిరిగుట్ట అక్షిత న్యూస్‌:** లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అర్చకులు వేదక్తంగా నిత్య పూజలను నిర్వహించారు. శనివారం కార్తీక మాసం సందర్భంగా భక్తులు స్వామివారి దర్శనానికి కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో జరిగే సుదర్శన నరసింహ హెూమం, సువర్ణ పుష్పార్చన, నిత్య కళ్యాణం, వేద ఆశీర్వచనం, సాయంత్రం జరిగిన వెండి జోడు మొక్కు సేవలో పాల్గొన్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా కొండకిందగల సత్యనారాయణ స్వామి వ్రత పూజలలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన అనుబంధ ఆలయమైన శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ ఆలయమైన పాత గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఉప ప్రధాన అర్చకులు లక్ష్మణాచార్యులు, సందీప్ కుమార్ చార్యులు, అరుణ్ కుమార్ చార్యులు, శ్రీనాథ్ చార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎంటీ కార్తీకమాసం వనభోజనంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్



**అక్షిత న్యూస్ / గాజులరామరం :** కుత్బుల్లాపూర్ హెచ్ఎంటీ కాలనీలో వివిఎమ్ఆర్ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వనభోజనాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ మాట్లాడుతూ, తెలంగాణ విడిపోయేటప్పుడు ప్రాంతాలుగా విడిపోదాం కానీ అన్నదమ్ముల్లాగా కలిసి ఉండాలని అప్పుడే అన్నానని గుర్తుచేశారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ "తెలంగాణ గడ్డమీద ఏ సంఘం వారైనా మనవారే అనే భావన నాకు ఎప్పుడూ ఉంటుంది. పేదవారికి హెూటళ్లకు వెళ్లే అవకాశం ఉండదు కాబట్టి ప్రతి సంఘానికి కమ్యూనిటీ హాల్ ఉంటే అక్కడ కూర్చొని మాట్లాడుకునే వెసులుబాటు ఉంటుంది. సంఘం అంటే కష్టసమయంలో ఆదుకునేది, అండగా నిలిచేది. అదే సంఘం యొక్క



మాధుర్యం అని అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ ప్రజలు తనను విశ్వసించి భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్న ఈటల రాజేందర్, మీకు ఎలాంటి సమస్య వచ్చినా, ఆపద వచ్చినా, అవసరం ఉన్నా మీ కుటుంబ సభ్యునిగా నేనున్నానని గుర్తుంచుకోండి అని హామీ ఇచ్చారు. తదుపరి మాట్లాడుతూ, వివిఎమ్ఆర్ కాపు సేవా సమితి వారు సామాజిక సేవా కార్యక్రమాలు, ఐక్యతను పెంపొందించే ఈ తరహా వనభోజనాలు మరెన్నో జరపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాపు సేవా సమితి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుట్టు చప్పుడు కాకుండా చనిపోయిన కార్మికున్ని తరలిస్తున్న శ్రీ ఇందు యాజమాన్యం





**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం శేరి గూడా గ్రామం లో తేది 24/10/2025 రోజునా శ్రీ ఇందు కాలేజ్ లో బీహార్ కు చెందిన దివాకర్ బత్ర తండ్రి చందర్ బత్ర గ్రామం దమ్మన్న గూడా, (మండలం) జరియా( జిల్లా) నంబ్బరంగా పూర్, స్టేట్ ఒరిస్సా రాష్ట్ర నికి చెందినా దివాకర్ బత్ర, తన తమ్ముడు ఇద్దరు కలిసి రెండు నెలలు గా పని చేస్తున్నారు, దివాకర్ బత్ర కార్మికుడు సంట్రిన్ పని చేస్తుండగా బిల్డింగ్ నుండి పడి చనిపోయారు కార్మికుడు శ్రీ ఇందు కాలేజ్ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా పోస్ట్ మటం చేయకుంగా కార్మికునికి నష్ట పరిహారం ఇవ్వవలసి వస్తది అని బీహార్ కు తరలించడం ప్రయత్నం చేయగా, ఇవార్త తెలిసిన ప్రజలు సమాచారం ఇవ్వగ మళ్ళీ ఇబ్రహీంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకొని రావడం జరిగింది,కాబట్టి వారి కుటుంబనికి 20,00000 లక్షలు రూపాయలు శ్రీ ఇందు కాలేజ్ యాజమాన్యం నష్ట పరిహారం ఇవ్వాలని సీఐటీయూ యూనియన్ మున్సిపల్ కన్వీనర్ చింత పట్ల ఎల్లేశ డిమాండ్ చేస్తున్నాము. చనిపోయిన కార్మికున్ని గుట్టు చప్పుడు చేయకుండా పంపించిన యాజమాన్యం పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం అనుమతులు లేకుంగా బిల్డింగ్ కట్టుతున్న వాటిని ఆపాలని, శ్రీ ఇందు కాలేజ్ ముందర బ్రిడ్జ్ కాడి నుండి పెట్రోల్ బంకు వరకు రోడ్ సెంటర్ నుండి 20 పిట్ల రోడ్ శ్రీ ఇందు కాలేజ్ లోపల ఉన్నా రోడ్ వేడెల్పుచేసి, ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము.

## నవంబర్ 7న పెన్షనర్ల చలో హైదరాబాద్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని దర్శిస్తూ నవంబర్ 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే కృష్ణయ్య ఎం సుబ్బయ్య తెలిపారు. ఆదివారం పెన్షనర్స్ భవన్లో రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన నగర కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2024 మార్చి నుండి రిటైర్డ్ ఉద్యోగులకు రావలసిన పెన్షనరీ ప్రయోజనాలను చెల్లించకుండా కాలయాపన చేస్తూ పెన్షనర్లకు రావలసిన కరువు భత్యం డియర్ నెస్ అలవెన్స్ చెల్లించకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిరసించారు. పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించి ఆరోగ్య కార్డులను అన్ని ఆసుపత్రులలో ఉపయోగపడే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. జిల్లా కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ పెన్షనర్లు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేనందున రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని పెన్షనర్లు నవంబర్ 7న పెద్ద ఎత్తున హైదరాబాదులో ప్రదర్శన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని పెన్షనర్లందరూ పాల్గొనాలని తెలిపారు. అనంతరం ఖమ్మం నెహ్రూ నగర యూనిట్ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా పి బసవరావు రాయల వెంకటనారాయణ టి జనార్ధన్ వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా రాధాకృష్ణ కార్యదర్శిగా దొడ్డ రమేష్ అసోసియేట్ అధ్యక్షులుగా మల్లెల శంకర్రావు ఆర్థిక కార్యదర్శిగా భానోత్ వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా బి కోటేశ్వరరావు తుమ్మల రజిని సహాయ కార్యదర్శిగా ఆంజనేయులు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా వై నరసింహారెడ్డి ప్రచార కార్యదర్శిగా రామస్వామి జిల్లా కౌన్సిలర్స్ గా కె రామ్మోహన్ రావు పి నాగార్జున ఎన్ వరలక్ష్మి ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్ పూర్ణచంద్రరావు ఖాజా మొయినుద్దీన్ సి బాబురావు ఉపేందర్ రావ్ డీకే శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 1 టౌన్ 39వ డివిజన్ లో పర్యటించిన బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం పర్యటన లో భాగంగా ఖమ్మం 1 టౌన్ అధ్యక్షులు గడీల నరేష్ అధ్యక్షతన బీజేపీ తెలంగాణా రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు అతిథులుగా 39వ డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పాలేపు రాము ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వదేశీ జాగరణ లో భాగంగా చేతి వృత్తి నిపుణులను కలవటం జరిగింది.దేశ ప్రజలందరూ కేవలం స్వదేశీ వస్తువులనే వాడాలి దేశ ఆర్థికవ్యవస్థను రాబోవు రోజుల్లో అగ్రగామిగా ఉండాలని పెద్దలు వ్యాఖ్యానించారు. అలాగే స్థానికంగా ఉన్న మేధర కాలనీ నందు చేతివృత్తుల వారిని కలిసి వారు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి వారిని సత్కరించుకోవటం జరిగింది.రాబోవు రోజుల్లో ప్రజలు చైతన్యవంతంగా ఆలోచన శక్తి ఉందని దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ వైపే చూస్తున్నారని తెలంగాణా వ్యాప్తంగా బీజేపీ ని అందరిస్తున్నారని పెద్దలు పొంగులేటి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర నాయకులు దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ ఈసారి ఖమ్మం ఖిల్లా పైన కాషాయ జెండా ఎగురవేసే విధంగా ప్రతీ ఒక్కరు కష్టపడాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది.జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నందు జరుగబోవు ప్రతీ జడ్పీటీసీ ఎంపీటీసీ ఎలక్షన్ నందు ప్రతీ చోట బీజేపీ తరపున పోటీ చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం జిల్లా నాయకులు నున్న రవి కుమార్ నల్లగట్టు ప్రవీణ్ తుమ్మ శివ జ్వాలా గౌడ్ రంగా కిరణ్ రవి రాథోడ్ రామిశెట్టి నాగేశ్వరావు ఏలూరి నాగేశ్వరావు భూక్యా నాగేశ్వర్రావు ఆర్ వి ఎస్ యాదవ్ కుమిలి శ్రీనివాస్ రుద్ర ప్రదీప్ మండల నాయకులు ఊరుకొండ ఖాదర్ కడదుల ప్రభాకర్ బొడ్ల శ్రీను బాలి బిందు మేడ సంపత్ మరిమెల్ల రామకృష్ణ సుర్య ప్రకాష్ మరియు స్థానిక మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలను కైవసం చేసుకోవాలి

**ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్.**

శంషాబాద్ అక్షిత ప్రతినిధి: బిఆర్ఎస్ అధిష్టానం ఆదేశానుసారం రాజేంద్రనగర్ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి సూచనల మేరకు శంషాబాద్ మండలం లోని గ్రామాలలో మండల అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కొరకు జరుగుతున్నటువంటి గ్రామస్థాయి విస్తృత సమావేశాలలో భాగంగా ఆదివారం పెద్దతూప్రా గ్రామంలో సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గాను ముఖ్య అతిథిగా స్థానిక ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.... చేతగాని కాంగ్రెస్ పాలనలో సామాన్య ప్రజలే కాకుండా అన్ని రంగాల ప్రజలు ఎంతో నష్టపోయారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ కుప్పకూలి పోయిందని రాష్ట్రం లో ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని అన్నారు. వీటన్నిటిని అదిగమించాలంటే అది బి.ఆర్.ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యం అని దానికి గాను రాబోయే స్థానిక ఎన్నికలలో వార్డు స్థాయి నుండి జడ్పీటీసీ వరకు అనింటిని కైవసం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఇట్టి సమావేశానికి విశిష్ట అతిథులుగా మాజీ డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, మాజీ సర్పంచ్ దేవులపల్లి సత్యనారాయణ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, మాజీ ఉపసర్పంచ్ బొగ్గుల లక్ష్మయ్య, వెంకటయ్య రాజు, మాజీ వార్డ్ సభ్యులు టి దాస్, గోవింద్, ప్యాక్స్ డైరెక్టర్లు డి. గౌతమ్, అంకం బాలయ్య రవి, కో–ఆప్షన్ డి. నరేష్, గ్రామ అధ్యక్షుడు మైల విద్యాసాగర్, ఉపాధ్యక్షుడు జె.రాజు, శ్రీనాథ్, సీనియర్ నాయకులు డి. అంజయ్య, కె. గోవింద్, కె. లక్ష్మణ్, ఎ. కుమార్, ఎం.డి. అజామ్, పి. జంగయ్య, డి. కుమార్, డి. నరసింహ, డి. శేఖర్, బి. ఆంజనేయులు, ఎన్. కృష్ణ, ఎన్. చెన్నకేశవ్, ఎన్. మహేష్, ఎం. రాములు,బి. విజయ్, కె. వెంకటేష్, కె. గణేష్, కె. శ్రీశైలం, ఎన్. అశోక్, బి. ప్రకాష్, కె. అరవింద్, ఎ. మహేందర్, ఎం. శివ, బి. నగేష్, ఎం. యాదయ్య, కె. సురేష్, డి. యాదయ్య, డి. చెన్నకేశవ్, డి. రాజు, కె. లక్ష్మణ్, అ కృష్ణ, బి. రవి, జి. సాయి, పి. హరీష్ రెడ్డి, షెలయ్య, ఎం. కరుణాకర్, ఎ. ప్రవీణ్, ఎ. శ్రీశైలం, ఎ. నరేష్, టి. కేశవ్, కె. బాలు, రంజా, సి. దాస్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుడు కళ్లెం రామస్వామి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్

**కీ.శే ఇంజ (బక్క) నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్**



యాదగిరిగుట్ట అక్షిత న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన కళ్లెం రామస్వామి గౌడ్ తాటి చెట్టు పై నుంచి పడి మృతి చెందాడు నిరుపేద అయిన కళ్లెం రామస్వామి గౌడ్ కుటుంబ సభ్యులు (కళ్యం తిరుపతి గౌడ్,) (కళ్లెం సిద్ధులు గౌడ్) లకు కీర్తిశేషులు ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ఇంజ నరేష్ 5,000/-రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు అందజేశారు అలాగే బీర్ల ఫౌండేషన్ నుంచి వచ్చే 50 కిలోల బియ్యాన్ని కూడా వారి కుటుంబానికి అందించారు కుటుంబానికి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో కళ్లెం పాండు గౌండ్,ఇంజ దాస్ కాకల్ల బాల్ నర్సయ్య, కళ్లెం నరసయ్య గౌడ్, కళ్యం యాదగిరి గౌడ్, కళ్లెం బిక్షపతి గౌడ్,కళ్లెం ఆంజనేయులు గౌడ్, కళ్లెం గణేష్ గౌడ్, కళ్లెం శ్రీను గౌడ్, కళ్లెం శ్రీనివాస్ గౌడ్, కళ్లెం రాజు గౌడ్ ,కళ్యం వెంకటేష్ గౌడ్ కళ్లెం రాజు గౌడ్, చేర్యాల నరేష్, పెంట పుండరీకం, మంగలి అంజయ్య ,కాకల్ల స్వామి, కళ్లెం చింటూ గౌడ్ , ఇంజ బలయ్య ఇంజ ఏసు,ఇంజ శ్రీరాములు, ఇంజ స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, చేర్యాల,వినోద్,ఇంజ మల్లయ్య, వట్టిపల్లి అబ్బయ్య, ఇంజ నవిన్,ఇంజ కర్ణకర్,ఇంజ సాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సుధాకర్, రఘు, ఇతర కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు

# బడా కాంట్రాక్టర్ల ముక్త్ తెలంగాణ కావాలి

**సబ్బండ వర్గాల కాంట్రాక్టర్లను కాపాడుకుందాం**

**మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు**



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంను ఏ లుతున్న తెలంగాణ యేతర బడా గుత్తదారులను పక్కన పెట్టి సబ్బండవర్గాల గుత్తే దారులను కాపాడుకుందామని తెలంగాణ మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు ఒక పత్రికా ప్రకటనలో అన్నారు.

చిన్న చిన్న పనులు చేసే సబ్బండ వర్గాల గుత్తేదారుల బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. మేఘ, రాఘవలకు దోచి పెట్టడం కాదు తెలంగాణ ఉద్యమ సమయం లో రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, రాంకీ అయో ధ్యరాంరెడ్డి, సుబ్బరామిరెడ్డి లాంటికొద్ది మందికే పెద్ద పెద్ద పనులు దక్కాయన్నారు.ఆ సమయంలోనే తెలంగాణ సబ్బండ వర్గాల సకల జన చిన్న చిన్న గుత్తేదారులు ఉద్యమ సంస్థలకు వ్యక్తులకు తమకు తోచిన సహాయసహకారాలు అందించారు. ఉద్యమ లో వాళ్ల వంతు నిర్వర్తించారు. చదివిన చదువు లకు ఉద్యోగాలు రాక, వ్యవసాయం లాభసాటి గాక వృత్తులు దెబ్బతిని చిన్న చిన్న పనులు చేసుకుంటూ బతుకుతున్న గుత్తేదారులు తెలంగాణ వచ్చాక ఈ బడా బడా దోపిడిదారులు పోయి తమంతా పనులు చేసుకుంటామని ఆశపడ్డారన్నారు. పెద్ద సారు వాళ్లందరిని ఊరిచ్చి ఊరిచ్చి ఉబ్బిచ్చి ఉబ్బిచ్చి ఉద్యమ అవసరాలు తమ సొంత అవసరాలు తీర్చుకున్నాడన్నారు. అనేక బలి (ప్రాణ)దానాలు, ఆస్తి నష్టాలు అష్టకష్టాలు పడి పోరాడి తెలంగాణ రాష్ట్ర గా తెచ్చుకుని ఉద్యమ నాయకుడికే సిఎం చేసుకున్నాకఅదే రాజశేఖర్ రెడ్డిలాగే ఈయన కూడా మేఘ కృష్ణారెడ్డి, జీవీపీర్ వీరారెడ్డి, లాంటి సీమాంధ్ర, రాఘవ పొంగులేటి శ్రీను లాంటి సీమాంధ్ర తెలంగాణ వ్యక్తులకు మైహోమ్, సిస్,

లాంటి తన కులపోల్ల కంపెనీలకే పెద్ద పెద్ద పనులు ఇచ్చాడన్నారు. బహుజన సబ్బండ వర్గాల గుత్తేదారుల పని పెన మీద నుంచి పొయ్యిలో పడ్డట్లయ్యిందన్నారు. రాజశేఖర్ గాని చంద్రశేఖర్ గాని వందమందిని కొట్టిని ఒక్కణ్ణి బతికించినట్లు వేలాది మందికి దక్కాల్సిన పనులు ఒక రిద్దరికే ఇచ్చి వీళ్ళ పొట్టలు గొట్టి వాళ్ల పొట్టలు నింపార న్నారు. మోడీనేమో దేశాన్ని అధాని అంబానీలకు అప్పగిస్తే చంద్రబాబు, చంద్రశేఖర్, జగన్, రేవంత్ లు తమ వంతుగా మేఘా, రాఘవ బ్రదర్స్ కే దోచి పెట్టారన్నారు. బినామీల సంగతి సరే సరి ఇంత చేస్తే బ్రదర్స్ తమ పనులు చిన్న చిన్న ముక్కలు చేసి తెలంగాణ బహుజన చిన్న చిన్న గుత్తే దారులకు ఇవ్వడం వాళ్ళను రకరకాలు గా వేధించి సమయానికి డబ్బులు ఇవ్వక సతాయించి వాళ్ళను మధ్యలోనే పనులు వదిలి పోయేలా చేసి ఆ పనుల డబ్బులన్ని దోపిడి దారులే దొబ్బారన్నారు.కెసిఆర్ ఉద్దేశ పూర్వకంగానే పనులను పెద్దవిగాచేసి పెద్దవాళ్లకు ఇచ్చి గద్దలాగా తన వాటా తాను అధికారుల వాటా అధికారులు దొబ్బి మిగతావి మేఘాలు మింగాయన్నారు. మిషన్ భగీరథలో ప్రభుత్వమే ఇనుము పైపులు గుత్తేదారులకు అందిచ్చి పనులు చేయిస్తే వేలాది మంది బాగు పడేవాళ్ళన్నారు. అలా చేయకుండా ఇద్దరికే ఇస్తే వాళ్ళు మళ్ళా చిన్న చిన్న వాళ్ళకే తక్కువకు ఇచ్చి పని చేయించుకుని ఎక్కువ లాభపడ్డారన్నారు. ధనిక రాష్ట్రంలో రావు ప్రభుత్వం చిన్న చిన్న పనులు గుత్తేదారులకు ఇచ్చి బిల్లులు ఎగ్గొట్టిం దన్నారు.రెడ్డిగారేమో మిగిలిన పనుల డబ్బులు ఆపి, రేడేళ్ళల్లో వీళ్ళు కొన్ని పనులు చేయించి ఇవ్వకుండా సతాయిస్తున్నారన్నారు

అదే మేఘ, రాఘవలకు మాత్రం ముందే అందిస్తున్నారన్నారు. పాత ప్రభుత్వం మన ఊరు మన బడి, ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల పేరుతో పనులుచేయించుకుని గుత్తే దారులకు డబ్బులు ఇవ్వడం లేదన్నారు. కాని మేఘా వాళ్లకు బదుల్లో ఫర్నిచర్ (సామాగ్రి) పనులు ఇచ్చి వాళ్లకు దోచి పెట్టారన్నారు. పొంగులేటి సుధాకర్‌రెడ్డి ఖమ్మం జిల్లాలో పంచిన గడియారాల్లోని డబ్బులు, తల్లి శ్రద్ధాంజలికి పత్రికల్లో ఇచ్చిన ప్రకట డబ్బులు ఇవన్ని తెలంగాణ గుత్తేదారులవి ప్రజలవన్నారు. దాదాపు నాలుగు వేల మంది గుత్తేదారులు ఇవ్వాళ చేసిన పనులకు డబ్బులు రాక నానా అవస్థలు పడుతున్నారన్నా రు. ప్రభుత్వమే కాకుండా జీవీపీఆర్, మేఘా, రాఘవ, కంపెనీలు చాలా మంది గుత్తేదారులకు కోట్ల రూపాయలు ఎగ్గొట్టారన్నారు. ప్రభుత్వం వీళ్లకు ఇచ్చిన పనులు వీళ్ళ సకాలంలో చేయలేక చిన్న చిన్న విభాగాలు చేసి చిన్న చిన్న వాళ్లకు ఇచ్చార న్నారు. వాళ్లకు డబ్బులు సమయానికి ఇవ్వక సతాయిస్తే కొంత మంది మధ్యలో పనులు వదిలేసి పోయారన్నారు, 50 శాతం మించి కూడా, వద లేసిన వాళ్ళున్నారన్నారు. ఇంకొందరు పనులు సక్రమంగా చేసినా డబ్బులు ఎగొట్టారన్నారు. ఇట్ల చాలా డబ్బులు మిగిలించుకున్నారన్నారు.

అందరూ కూడా తిరిగి ఇచ్చేయాలన్నారు. వెయ్యి మంది పొట్టలు కొట్టి ఒక్కని మేపడం కాదన్నారు. కెసిఆర్ ఒక్కడే పంట కోసుకుపోతే కాంగ్రెసోళ్ళు పరిగె ఏరుకుంటున్నారన్నారు. సిఎం తమ్ముళ్ళు,మంత్రులు, ఒక మంత్రి భార్య, ఇంకో మహిళా మంత్రి కుటుంబసభ్యులు ఇలా అందరూ పర్సంటేజ్ కి పనులు ఇస్తున్నారన్నారు. బిల్లులు చేస్తున్నారు పనులు పెంచాలి పంచాలన్నారు.బడా గుత్తేదారులను పక్కన పెట్టాలన్నారు.వాళ్ళ నుంచి చిన్న చిన్న గుత్తేదారులకు పనులు ఇప్పించాల న్నారు. పెండింగ్ లో వున్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.

## ఆగని అక్రమ ఇసుక దందా....



నంగునూర్, అక్షిత ప్రతినిధి: ఆదివారం ఉదయం 6, 7 గంటల సమయంలో బద్దిపడగ గ్రామంలో హెడ్ కానిస్టేబుల్ బి సంపత్ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా తంగళ్ళపల్లి గ్రామం నుండి ట్రాక్టర్ డ్రైవర్లు బిట్ల రాజు మరియు బొజ్జ అనిల్ మరియు ఇట్టి ట్రాక్టర్ ఓనర్లు అయినా కొత్తూరు రమేష్ మరియు కొత్తూరు సంపత్ వీరందరి గ్రామం తంగళ్ళపల్లి కోహెడ మండలం వీరు అందరూ కలిసి ఒక ఐచేర్ మరియు ఒక మహీంద్రా మొత్తం రెండు ట్రాక్టర్లలో దొంగత నముగా తంగళ్ళపల్లి వాగు నుండి ఇసుకను తీసుకొని సిద్దిపేట వైపు తరలిస్తుండగా పోలీస్ వారికి దొరికరు వారిని పిఎస్ కు తీసుకువచ్చి వారి పైన సుమోటో కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా అందులో కొత్తూరు రమేష్ కు 14 రోజులు రిమాండ్ విధించగా అట్టి వ్యక్తిని కరీంనగర్ డిస్ట్రిక్ట్ జైలుకు తరలించినమని రాజగోపాల్ పేట ఎస్సై ఎస్సై తెలిపినారు తరువాత రాజగోపాల్పేట ఎస్సై వివేక్ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అనుమతులు గానీ పరిమి షన్లు లేకుండా అక్రమ ంగా ఇసుక తరలిస్తే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# బీసీల రాజకీయ అస్తిత్వం ...

# "గుండెబోయిన"

**సాగర్ చరిత్రలో చెరగని ముద్ర..!**

**బీసీల రాజకీయ చైతన్య దివిటి...!**

**పెద్దదేవులపల్లిలో గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ విగ్రహావిష్కరణ**



**త్రిపురారం, అక్షిత న్యూస్ :** నాగార్జునసాగర్ అంటే ఇద్దరు మిత్రుల చరిత్ర. పెద్దదేవులపల్లి, చలకుర్తి పల్లెల కథ. రాజకీయ ప్రత్యర్థులైనప్పటికీ కష్టం వస్తే కలిసి పలకరించుకొనే స్ఫూర్తి.. సంస్కృతికి ప్రతీక. పెద్దదేవులపల్లి అంటేనే రామ్మూర్తి యాదవ్. త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామం అంటే అందరికీ ముందుగా యాది కొచ్చేది మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ ఊరు అని. ఆ తర్వాత రెడ్డి ల్యాబ్స్ పరిశ్రమ. తాతల తండ్రుల కాలం నుంచి 100 ఎకరాలకు పైగా వ్యవసాయ భూములు కలిగి ఉన్న ఫస్ట్ నుంచే వ్యవసాయ కుటుంబం. పెద్దదేవులపల్లి మేజర్ గ్రామపంచాయతీ కావడంతో పాటు అన్ని కులాల మతాల ఆత్మీయ బంధాల సమ్మేళనమై ఉండేది. సర్పంచ్ గా సేవలందించిన రామ్మూర్తి యాదవ్ ఆధిపత్య రాజకీయాలపై ఊహించని విధంగా తిరుగుబావుటా ఎగురవేశారు.

**జానకి రామయ్య సహకారం.!!!**

మిత్రుడు జానారెడ్డిపై తిరుగులేని విజయం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో టిడిపి హవా నడుస్తున్న సమయంలో త్రిపురారం మండల కేంద్రానికి చెందిన రాజకీయ మేధావి గోడపర్తి జానకిరామయ్య ప్రోత్బలంతో 1994లో తెలుగుదేశం పార్టీ పక్షాన అప్పటి చలకుర్తి నియోజకవర్గం నుంచి తన మిత్రుడైన సీనియర్ మంత్రి కుందూరు జానారెడ్డిపై పోటీ చేసిన గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ ఊహించని విధంగా తిరుగులేని విజయం సాధించడం సాగర్ రాజకీయ చరిత్రలో చెప్పుకోదగిన అంశం. 1994లో చలకుర్తి శాసనసభ్యునిగా ఎన్నికైన గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ నియోజక వర్గంలో అనేక మందికి రాజకీయ భవిష్యత్తు ఇచ్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బీసీ గొంతుకై నిలిచారు. అలాగే ఆరేళ్ల క్రితం ఆయన మరణించేంత వరకు కూడా సాగర్ నియోజకవర్గంలో రాజకీయంగా తన ప్రభావం చూపించారని వక్తలు పేర్కొన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సాగర్ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ పనులు ప్రారంభం



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** నేడు సోమవారం 27వ తేదీ నుండి శామీర్ పేట్ లోని నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో రిజిస్ట్రేషన్ పనులు ప్రారంభం కానున్నాయి. శామీర్ పేట్ లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నూతన భవనాన్ని ఈ నెల 16 న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం డాక్యుమెంట్ రైటర్స్ తో సబ్ రిజిస్ట్రార్ అనిల్ కుమార్ నూతనంగా ప్రారంభించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించారు. పాత కార్యాలయ ప్రాంగణంలో పెండింగ్ లో ఉన్న డాక్యుమెంట్ రైటర్ల కార్యాలయాల పనులు ప్రారంభం కానున్నాయి.

## ఆత్మీయంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం






**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత,ప్రదర్శన కళలు,మీడియా స్టడీస్ విభాగాలు సంయుక్తంగా మహిషాసుర మర్ధినీ స్తోత్రం యొక్క ఆత్మీయ ప్రదర్శనను నిర్వహించాయి. సమకాలీన సృజనాత్మకతతో శాస్త్రీయ భక్తిని అందంగా మిళితం చేసిన ఈ ప్రదర్శన,గీతం విద్యార్థుల కళాత్మక ప్రతిభను ప్రదర్శించింది. గీతంలో బీఏ, బీబీఏ,సీఎస్ఈ చదివే విద్యార్థులు సుచి పాండే,శ్వేతశ్రీ, నాగభూషిత,సాయి లేఖన, విశ్వజనని,వర్ష సత్యనారాయణ, అభ్యుదయ్ సుర,దీపక్ కుమార్, ఆనంద్ కంచి,నందిత్,రేవంత్, నిధీష్ కడవేర్గు,నితిన్ జాసన్ ఈ అద్భుతమైన గీతాన్ని ఆలపించారు. భావనతో పాటు, సంగీతాలను లలిత,ప్రదర్శన కళల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు మృదురవళి దర్భ,ఆనందు మురళి రూపొందించారు. ఈ ప్రదర్శనలో చంద్రకాంత్ పెర్కషన్లపై, మహావాది వాసు విశ్వనాథ్ వయోలిన్ పై,రాఘవ సాయి ఫ్లూట్,కీబోర్డు, ఆడియో మిక్సింగ్ లతో సహకరించారు.

ఆడియో,సౌండ్ ఇంజనీరింగ్ ను మీడియా స్టడీస్ ప్రొఫెసర్ (ప్రాక్టీస్) ఎస్.ఆర్.సంజీవ్ కుమార్ నిర్వహించగా,కృష్ణ గంగాధర్ విజువల్స్ కు దర్శకత్వం వహించారు. సీతారాం వీడియో ఎడిటింగ్,ఫైనల్ మిక్స్ నిర్వహించారు. గీతం యొక్క అంతర్ విభాగ స్ఫూర్తిని

ఈ సహకార నిర్మాణం ప్రతిబింబించడమే గాక,కళ,భక్తి, సృజనాత్మకతను ఏకతాటిపై జరుపుకోవడానికి,విభిన్న విభాగాల విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చింది.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన గుర్రాల పరమేష్ తాజా మాజీ సర్పంచ్



**మునుగోడు,అక్షిత ప్రతినిధి:** మునుగోడు మండలంలోని సింగారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుర్రాల పరమేష్ ఎంపి ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఇప్పుడు తన వ్యక్తిగత కారణాల వల్ల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా రాజీనా మాకు కారణం నా వ్యక్తిగత పనులకు సమయాభావం లేనందున కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానుఅని తెలిపారు.

# లింబాద్రిగుట్ట జాతర



## ట్రాఫిక్ నియంత్రణ చర్యలు

**నిజామాబాద్, అధికార ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండలంలో వచ్చే నెల 5న, జరిగే భీమ్గల్ లింబాద్రిగుట్ట జాతర సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున, జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ముందస్తుగా భద్రతా పరంగా, వాహనాల రాకపోకల సౌకర్యార్థం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సాఫీగా వెళ్లేందుకు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడం జరుగుతుందని భీంగల్ పోలీస్ అధికారులు తెలియజేశారు. గత సంవత్సరం భక్తులు ఒకే మార్గం ద్వారా లింబాద్రిగుట్టకు వెళ్లడం వలన రద్దీ ఏర్పడి కొంత అసౌకర్యం కలిగిన విషయం గుర్తుంచు కొని, ఈసారి పోలీస్ శాఖ ఒకే దిశలో వాహన రాకపో కలు ఒకే మార్గం గుండా అమలు చేయాలని నిర్ణయి ంచినట్లు భీంగల్ పోలీస్ అధికారులు తెలిపారు. అందు వల్ల భక్తులుకింది మార్గాలను అనుసరించవలసిందిగా కోరబడుచున్నది:

**ప్రవేశ మార్గంలు**

భీంగల్ → పురానిపేట్ → లింబాద్రిగుట్ట మీదకు భక్తులు వెళ్లేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని భీంగల్ పోలీస్ అధికారులు తెలియజేశారు.

**నిష్క్రమణ మార్గంలు**

లింబాద్రిగుట్ట → పల్లికొండ → లింగాపూర్ - సిద్ధపల్లె → భీంగల్ గ్రామాల మీదుగా వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్న మన్నారు.

భారీ వాహనాల నిష్క్రమణ కోసం

పల్లికొండ-పిప్రి-ముచ్కూర్ → బెజ్జోర → భీంగల్ మీదుగా భారీవాహనాలను వెళ్లకుండా నియంత్రణ చర్యలు చేపట్టడం జరిగిందని భీంగల్ సిఐ సత్యనారాయణ గౌడ్, ఎస్ఐ. సందీప్ ను తెలిపారు. పోలీసు శాఖ తరఫున భక్తులు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, పోలీసు సిబ్బందికి సహకరించి జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు సహాయపడ వలసిందిగా ప్రార్థించబడుతుంది. భక్తుల సౌకర్యం, భద్రత, నిరంతర రాకపోకల కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు, వివిధ శాఖల అధికారులకు సహకరిం చగలరని ఆశిస్తున్నాము అని భీంగల్ పోలీస్ అధికారులు కోరారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి :** మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామానికి చెందిన పంది శ్రీధర్ గత నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఎస్ఎస్సి బ్యాచ్ ( 2015 – 16 ) స్నేహితులు ఆదివారం శ్రీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి, తమకు మంచి స్నేహితున్ని కోల్పోవడం బాధాకరమన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.

## అంబేద్కర్ భవన నిర్మాణం కోసం మంత్రిని కలిసిన నాయకులు



**మేడ్చల్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శామీర్ పేట్ దళిత సమాఖ్య నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శామీర్ పేట్ మండల కేంద్రంలోని నిర్మాణంలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవనానికి 25 లక్షల నిధులు మంజూరు చేయాలని దళిత సమాఖ్య అధ్యక్షులు రామ్మోహన్ ఆధ్వర్యంలో దళిత సామక్య నాయకులు మంత్రి ని కలిసి కోరారు. మంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి భిక్షపతి, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, నాయకులు ఊరడి వెంకటేష్, కొమ్ము వినోద్, మునికొండ నవీన్, పిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓ సి చెక్కు అందజేత



**యాదగిరిగుట్ట/ అక్షిత న్యూస్:** యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్తయ్య గౌడ్,కాలు సర్జరీ కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో చికిత్స కాగా సర్జరీ కోసం,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య 75 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస్ రాజేష్,చొల్లేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, చొల్లేరు గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్ గౌడ్,రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ , మహ్మద్ జానీ,ఎర్రగుంట స్వామి,కొరకోప్పుల ప్రవీణ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటు ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలి

**వైద్య శాఖ టాస్క్ పోర్స్ నివేదిక బయట పెట్టాలి**

**వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**




**మెదక్, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు. కేకే భవన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో కనీస సౌకర్యాలు లేకుండా,ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో వరుస ఘటనలు జరుగుతున్న జిల్లా అధికారులు స్పందించటం లేదని విమర్శించారు. రాష్ట్ర టాస్క్ పోర్స్ అధికారుల నివేదిక బయట పెట్టాలని అన్నారు. ఇప్పటికే జిల్లా లో 17 ప్రైవేట్ ఆసుపత్రులకు పెయింట్ వేసినట్టు వార్తలు వస్తున్నాయి.25 మంది నకిలీ వైద్యులను ఐఎంఏ గుర్తిస్తే జిల్లా ఆరోగ్య అధికారులు ఏం చేస్తున్నారని అన్నారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అధికారులు తనిఖీలు చేస్తుంటే జిల్లా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.మందులు, టెస్ట్ లకు అంతు లేకుండా ఉన్నదని అన్నారు. ల్యాబ్, స్కానింగ్ సెంటర్ లను కూడా పర్యవేక్షణ చేయాలని అన్నారు.కనీసం స్కానింగ్ మెషిన్ కూడా తనిఖీ చేయటం లేదంటే ఆరోగ్య శాఖను వెంటనే మంత్రి ప్రక్షాళన చేయాలని అన్నారు.లేనిచో ఆందోళన చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు మాణిక్యం, రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ మన్ కీ బాత్ తిలకించిన బీజేపీ నేతలు



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి:** అత్తాపూర్ డివిజన్ లో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమము థీమ్ విస్తా అపార్ట్మెంట్లో బూత్ నెంబర్ 243 హైదర్ గూడ లో ఆర్. ఎస్. ఎస్. సీనియర్ నాయకులు పెంటల సుధాకర్ రెడ్డి స్వామి ఇంట్లో వారి కుటుంబ సభ్యులు, అపార్ట్మెంట్ వాసులతో కలిసి వీక్షించడం జరిగినది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ప్రస్తుతం ప్రజలందరూ పండుగలు జరుపుకోవడంలో ఉల్లాసంగా ఉన్నాయన్నారు. మనము మొన్ననే దీపావళి పండుగ,చట్ పండుగ జరుపుకున్నామని. ఆపరేషన్ సింధూర్ భారతదేశానికి ఎంతో గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలో కూడా దేశ ప్రజలు దీపావళి పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. జీ.ఎస్.టీ. తగ్గింపు ద్వారా కూడా ప్రజలు చాలా సంతోషంగా దీపావళి పండుగ జరుపుకున్నారని అర్థం వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు స్వదేశీ వస్తువులు కొనడం లో కూడా చాలా ముందుకు వస్తున్నారన్నారు. మనము ప్రస్తుతము బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతరం 150 వ వసంతాలను కూడా జరుపుకుంటున్నామని ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి కార్యక్రమాన్ని అక్టోబర్ 31 న కూడా ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు నిజాం నిరంకుశ పాలన మెడలు వంచి తెలంగాణకు స్వతంత్రాన్ని అందించిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. కొమరం భీమ్ నిజాం రజాకర్ల తో పోరాడిన ఉద్యమాల గురించి కూడా మాట్లాడినరని గుర్తు చేశారు. భవిష్యత్తు తరాల కోసం వందేమాతరం గీతంతో సంబంధించిన ఎన్నో కార్యక్రమాలు జరగబోవుచున్నవి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మన్ కీ బాత్ కో కన్వీనర్ సాబాధ విజయ్ కుమార్, కొలన్ వరదరాజు రెడ్డి స్వామి, అత్తాపూర్ డివిజన్ బిజెపి సెక్రెటరీ మ్యాడం రాము, బబిత, రిషిత్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాప్రా డివిజన్ అధ్యక్షుడిగా సత్యనారాయణ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా జీ. సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా పి రామవతారం, ఆర్.జ్ఞానేశ్వర్ రెడ్డి స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం లక్ష్మీనారాయణ పి మాధవరెడ్డి వై దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా ఈ వెంకటరమణారెడ్డి, ఇజాజ్ అహ్మద్, రామ్ చంద్రు, ఏం రేణుక, నాగువంచ నరసింహారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. సంఘం బలోపేతానికి పాటు పడతానని చెప్పారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.రిటైర్డ్ పర్సన్స్ మిర్యాలగూడ డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా జీ. సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా పి.రామవతారం, ఆర్.జ్ఞానేశ్వర్ రెడ్డి, స్వరూపరాణి, ప్రధాన కార్యదర్శిగా పులి కృష్ణమూర్తి సహాయ కార్యదర్శిగా ఎం.లక్ష్మీనారాయణ పి.మాధవరెడ్డి వై దుర్గారాణి కోశాధికారిగా కేశవులు కార్యవర్గ సభ్యులుగా పి.వెంకటరమణారెడ్డి, ఎజాజ్ అహ్మద్, రాంచంద్రు, ఎం.రేణుక, నాగువంచ నరసింహారావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు, ఆల్ పెన్షనర్స్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సంఘం బలోపేతానికి పాటు పడతానన్నారు. తనను ఎన్నుకున్నందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు